క్లుప్తంగా

వైభవం..కల్యాణ వెంకన్న శ్రవణోత్సవం



ఊరేగింపులో స్వామి, అమ్మవార్లు

నారాయణవనం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధ ప్రసిద్ధ శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జన్మ నక్షత్రం శ్రవణాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో ఆలయాన్ని తెరచి నిత్యపూజా కైంకర్యాలను పూర్తి చేశారు. శ్రవణం గడియల్లో అర్చనలు చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి వాహనం కొలువుదీర్చి తిరు వీధుల్లో ఊరేగించారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించి నైవేద్య సమర్పణం చేశారు. ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్, షరాబ్ షనాయ్, భద్రతా జమేదార్ వెంకటరమణ పర్యవేక్షించారు.

కమనీయం..కల్యాణం



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పూజారులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వా మి ఆలయ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీప్రసన్న వేంకటేశ్వస్వామి, శ్రీదేవి, భూదేవి కల్యా ణోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 11 గంటలకు స్థానిక పద్మావతి సేవా మందిరంలో జరిగిన ఈ వేడుకలో ఉత్సవ మూర్తులకు అభిషేక పూజలు, అలంకరణలు చేశారు. తదుపరి వేదికపై కొలువుదీర్చి శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం వైభవంగా జరిగింది. గోపూజ ని ర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.

మోడల్ పోలింగ్ బూత్ పరిశీలన



పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న అధికారులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ బూత్‌ను బుధవారం మండల మండల ఎన్నికల అధికారి, తహసీల్దారు పటాన్ మహ్మద్ ఆలీఖాన్, డిప్యూటీ తహసీల్దారు శాంతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటింగ్‌పై అధికారులకు అవగాహన కల్పించేందుకు మోడల్ పోలింగ్ బూత్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గదులకు విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యం ఉందా, లేదని పరిశీలించామని పేర్కొన్నారు. వీఆర్ఓ ప్రసాద్, పాల్గొన్నారు.

పింఛన్ల అందజేత




పింఛన్ అందజేస్తున్న గ్రామ కార్యదర్శి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో బుధవారం మంచానికే పరిమితమైన వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ఇంటికి వెళ్లి గ్రామ కార్యదర్శులు, గ్రామ సచివాలయాల సిబ్బంది పింఛన్ల నగదు అందజేశారు. మిగిలిన వారికి డీపీటీ ద్వారా వారి అకౌంట్లలో పింఛన్ నగదును జమచేశారు. ఉదయం 7 గంటల నుంచే పింఛన్ నగదు పంపిణీ చేశారు.

వ్యక్తిపై కేసు నమోదు

ఏర్పేడు: మండలంలోని మోదుగులపాలెంలో ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీరామశ్రీనివాసులు బుధవారం రాత్రి తెలిపారు. హరిపై అదేగ్రామానికి చెందిన రాజేష్ భూ తగాదాతో దాడి చేసి గాయపరిచాడన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

అనారోగ్యంతో హెచ్‌ఎం మృతి



దావాల జయరామ్(ఫైల్)

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దవాల జయరామ్ అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఈయన మృతికి పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు. విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చడంలో ఆయన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు.

బాబు అంటే మోసం.. జగన్ అంటే నమ్మకం

- సత్యవేడు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్
- వరదయ్యపాళెంలో హోరెత్తిన ఎన్నికల ప్రచారం



వరదయ్యపాళెం దళితవాడ ఎన్నికల ప్రచారంలో నూకతోటి రాజేష్, నాయకులు

వరదయ్యపాళెం: జగనన్న అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం..ఇది ప్రజల మాట అని వైఎస్సార్‌సీపీ సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించారని అన్నారు. బుధవారం వరదయ్యపాళెం మేజర్ పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో హోరెత్తింది. పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, మండల యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలు, పూలజల్లులతో పాటు హిందూ, ముస్లిం మతపెద్దల ఆశీస్సులతో నూకతోటి రాజేష్‌కు ఘన స్వాగతం పలికారు. వడ్డిపాళెం, శాటిలైట్‌కాలనీ, బలిజపాళెం, అరుంధతివాడ, వరదయ్యపాళెం దళితవాడ, గోపాలరావుకాలనీ, బీసీ కాలనీ, వరదయ్యపాళెం టౌన్, హైస్కూల్ గిరిజన కాలనీ, విజ్ఞాన్‌నగర్, గోవర్ధనపురం, బీజీఆర్‌కాలనీలలో రాజేష్ ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. వైఎస్సార్‌సీపీ గెలుపునకు మద్దతు పలికి మళ్లీ జగనన్నను సీఎం చేసుకునేందుకు సంపూర్ణ మద్దతు పలకాలని కోరారు. అనంతరం పలుచోట్ల ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలు రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకు వేసి సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరారు.



వరదయ్యపాళెంలో పార్టీ శ్రేణుల ర్యాలీ



ముస్లిం మతపెద్దల ఆశీర్వాదం

బాబు హామీలన్నీ నీటి మూటలే

మరోసారి రాష్ట్ర ప్రజలను మోసగించేందుకు సూపర్ సిక్స్ పేరుతో బూటకపు హామీలు ఇస్తున్న చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదని ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ విమర్శించారు. ఆచరణకు సాధ్యంకాని హామీలతో మేనిఫెస్టో విడుదల చేయడం బాబుకు అలవాటే అన్నారు. అందుకు భిన్నంగా జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి చూపించారన్నారు. నవరత్నాల ప్లస్ పేరుతో వివిధ సంక్షేమ పథకాల లబ్ధిని పెంచడంతో పాటు అమలు చేసే వాటిని మాత్రమే తాజా మేనిఫెస్టోలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారన్నారు. మాయమాటలు చెప్పే తెలుగుదేశం కూటమికి ఎన్నికల్లో ఓటు వేస్తే సంక్షేమాన్ని వదులుకోవాల్సిన పరిస్థితి ఎదురౌతుందని తెలిపారు. ప్రతి పేదవాడికి సంక్షేమం అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని, అందుకు అన్నివర్గాల వారు మద్దతు పలకాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి, తాడిపత్రి, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు బీరేంద్ర వర్మ, ద్వారకానాథరెడ్డి, సీనియర్ నాయకులు భానుప్రకాష్ రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ బొర్రా మాధవి రెడ్డి, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, మండల యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బందిల సురేష్, దేవాంగ సంఘం మాజీ అధ్యక్షుడు పృథ్వీ రవి, మండల ప్రచార కన్వీనర్ చిలమత్తూరు భాస్కర్ రెడ్డి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్, కార్యదర్శి అబ్దుల్, లతీఫ్, ఎస్సీ సెల్ కన్వీనర్ ప్రభాకర్, బీసీ సెల్ కన్వీనర్ శేఖర్ యాదవ్, నాయకులు నానిరెడ్డి, మహేంద్ర, విజయ్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబువి బూటకపు హామీలు

ఏర్పేడు: చంద్రబాబువి బూటకపు హామీలని, వాటిని ప్రజలు నమ్మొద్దని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని బండారుపల్లె, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, ఎంపీ వేర్వేరుగా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఎంపీ మాట్లాడుతూ సీఎం జగనన్న ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందించినట్లు వివరించారు. సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం సాధ్యమైందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలన్నారు.



బండారుపల్లె ప్రచారంలో ఎంపీ గురుమూర్తి

విద్యార్థినికి అభినందనలు

పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మండలంలోని బండారుపల్లె గ్రామానికి చెందిన బండారుపల్లె జననిని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి అభినందించారు. జనని పదవ తరగతిలో 600లకు 592 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా విద్యార్థిని ఇంటికి వెళ్లి అభినందించి బహుమతి అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్‌లు జీవిత, వైస్ ఎంపీపీలు తిరుపతి జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కరీముల్లా, అధికార ప్రతినిధి మునికృష్ణారెడ్డి, నాయకులు చెంచయ్య, హరి, లోకనాథరెడ్డి, గురునాథం, భాస్కర్‌రెడ్డి, గంగయ్య యాదవ్, పత్రా సిద్దయ్య, రాంబత్తెయ్య, జీపీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందజేత

టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్

వరదయ్యపాళెం: మండలంలోని గూడలవారిపాళెం పంచాయతీ చెంచురామశెట్టికండ్రిగకు చెందిన పలువురు కీలక టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం వరదయ్యపాళెంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ వార్డు సభ్యుడు శివాజీ, వెంకటరమణ, తిరుపాలయ్య, చెంచురామయ్య వైఎస్సార్‌సీపీలోకి చేరగా వారికి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగనన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ గెలుపునకు తమవంతు కృషి చేస్తామని వారు వెల్లడించారు.

10 ఎకరాల పండ్ల తోట దగ్ధం

పిచ్చాటూరు: మండలంలోని బంగాళ పంచాయతీలో ప్రభాకర్ నాయుడుకు చెందిన 10 ఎకరాల పండ్ల తోట బుధవారం అగ్నికి ఆహుతైంది. గ్రామస్తుల కథనం మేరకు.. ప్రభాకర్ నాయుడుకు సర్వే నం.127/1ఏ, 1బీ, 127/2లోని పది ఎకరాల్లో మామిడి, పనస, నేరేడు, వేప తోట ఉంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో తోటలో మంటలు చెలరేగుతున్నట్లు పశువుల కాపరులు సమాచారం చేరవేశారు. ఈ మేరకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. పుత్తూరు నుంచి ఫైర్ ఇంజిన్ వచ్చే లోపే చెట్లు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లి ఉండవచ్చని అటవీశాఖ అధికారులు అంచనా వేశారు.

షాదీ మహల్‌లో ఘనంగా ఖత్నా



కార్యక్రమంలో పాల్గొన్న అంజూరు శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఈదులగుంట షాదీమహల్‌లో హజరత్ మహబూబ్ సుబహాని(రహ) చిల్లా నిషాస్ ముతవల్లి షేక్ మీర్జాన్‌సాహెబ్ ఆధ్వర్యంలో ముస్లిం చిన్నారులకు ఉచిత ఖత్నా(ఒడుగులు) కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ముతవల్లి మీర్జాన్‌సాహెబ్ 26 ఏళ్లుగా ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. 75మంది చిన్నారులకు ఒడుగులు చేశారు. మైనారిటీ నాయకులు అన్వర్‌బాయ్, చాంద్‌బాషా, గోరా, కాజీ, ఇస్తాయిన్, కలాం, లాల్‌బాషా, ఆసిఫ్‌బాషా, షఫి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి



శ్రీకాళహస్తి : మేడే సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని సన్మానిస్తున్న కార్మికులు

శ్రీకాళహస్తి : కార్మికశక్తి అనంతం..ఎన్ని యంత్ర పరిశ్రమలు వచ్చినా శ్రామికుల చెమట చుక్కల ఇంధనం లేనిదే ముందుకు కదలదని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మేడే సందర్భంగా కార్మికులు ఎమ్మెల్యేను కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్ చేసి కార్మికులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రామిక శక్తి ఎంతో గొప్పదన్నారు. కార్మికులకు ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి తానెప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. మేడే శుభాకాంక్షలు తెలిపారు. బీఎంఎస్ఆర్ యూనియన్ ప్రెసిడెంట్ సురేష్, కార్మికులు కన్నయ్య, బాలసుబ్రహ్మణ్యం, మునస్వామి, రాజా రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

- పట్టణంలోని ఎంజీఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో మేడే సందర్భంగా బుధవారం కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు వందమందికి పైగా వైద్యపరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఎంజీఎం ఆస్పత్రి ప్రారంభించినప్పటి నుంచి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ ఆస్పత్రిలో 24గంటల అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్యశ్రీ, పలు రకాల ఇన్సూరెన్సు సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.



శ్రీకాళహస్తి: వైద్యశిబిరానికి హాజరైన కార్మికులు

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: కార్మిక దినోత్సవాన్ని బుధవారం పట్టణంలో వామపక్షాల నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్మిక జెండాను ఎగురవేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్మిక సంఘం నాయకులు రామచంద్రా రెడ్డి, జగన్నాథం, జానకిరామన్ పాల్గొన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: పాపానాయుడుపేట, ఏర్పేడులో సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ ఆటో యూనియన్ నాయకులు, సీతారాంపేట సమీపంలోని ఎఫ్‌సీఐ గోదాము వద్ద హమాలీలు జెండా ఆవిష్కరించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. సీఐటీయూ, ఆటో యూనియన్ నాయకులు కరీముల్లా, వెంకటేశ్వరరావు, రాంబాబు, గిరి, బుజ్జయ్య, మణి, రవి తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడులో..

సత్యవేడు: పట్టణంలో సీఐటీయూ డివిజన కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం, పోస్టాఫీసు, ఆటో స్టాండు వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. వివిధ కార్మిక సంఘనాయకులుపాల్గొన్నారు.

సంక్షేమం జగనన్నతోనే సాధ్యం



రేణిగుంట ఎన్నికల ప్రచారంలో బియ్యపు శ్రీవాణిరెడ్డి, నాయకులు

రేణిగుంట: నవరత్నాల పథకాలు మళ్లీ పేదల ఇంటి ముంగిటకే రావాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి అన్నారు. రేణిగుంట పట్టణం వేణుగోపాలపురం, వడ్డిమిట్ట, శివకుమార్‌నగర్, బజారు వీధిలో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగన్నరేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ బుక్‌లెట్‌లను పంచారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 30 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని శ్రీకాళహస్తిని అభివృద్ధిపథంలో నడిపించిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాజకీయాలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందాయని గుర్తు చేశారు. ఈ పాలనలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ అండగా నిలిచి మరోమారు వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సిద్దాగుంట సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, జువ్వల దయాకర్ రెడ్డి, నెమలి పార్థసారథి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం, ఆవు ల మునివెంకట్రామిరెడ్డి, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, జాన్‌బాబు, నాగరాజు, కుట్టి, కృష్ణమూర్తి, ఈశ్వరి, చైతన్య, శ్రీకాంత్, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటేయమని అడుగుతున్న శ్రీవాణిరెడ్డి

ఏం చేశావని మళ్లీ వచ్చావ్?

- చిలమత్తూరు గ్రామస్తుల అడ్డగింత
- వెనుదిరిగిన ఆదిమూలం

వరదయ్యపాళెం: మండలంలోని చిలమత్తూరులో ఎన్నికల ప్రచారానికి బుధవారం సాయంత్రం వెళ్లిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలంకు చుక్కెదురైంది. మా ఊరికి ఏం చేశావని ఓట్ల కోసం వచ్చావు..? అంటూ ఆదిమూలం కారును అడ్డగించి స్థానికులు ప్రశ్నించారు. ఐదేళ్లలో తమ గ్రామానికి వచ్చిన అభివృద్ధి పనులను పక్కదారి పట్టించి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ప్రచారానికి వచ్చావంటూ నిలదీశారు. దీంతో ఆదిమూలం ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరయ్యారు. స్థానిక నాయకులు కొందరు సర్దుబాటు చేసేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో చిలమత్తూరు పాత దళితవాడ నుంచి ప్రచారం చేయకనే వెను దిరిగారు.



చిలమత్తూరులో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలం వాహనాన్ని అడ్డుకుంటున్న స్థానికులు

సంక్షేమ పాలనను కొనసాగిద్దాం





ఇంటింటి ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: సంక్షేమ పాలనను మరోసారి ప్రజలు ఆదరించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె, వైఎస్సార్ సీపీ తొట్టంబేడు ఇన్‌చార్జ్ పవిత్రారెడ్డి అన్నారు. పట్టణంలోని 32వ వార్డు పరిధిలో బుధవారం ఆమె ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో జరిగిన మేలును వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేనివిదంగా మన రాష్ట్రంలో పేదప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గత టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల కనుసన్నల్లో ఆ పార్టీ వారికే పథకాలు అందాయని పేర్కొన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లోనే పథకాల నగదు జమ అవుతోందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూపదన్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నారన్నారు. గత పాలకులు గెలిచిన వెంటనే హైదరబాద్‌లో తమ వ్యాపారాలను చూసుకునేవారని, చుట్టపు చూపుగా ఎప్పుడో ఒకసారి వచ్చి వెళ్లేవారని ఆరోపించారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి బియ్యపు మధుసూదన్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటుల ఉండేందుకు పట్టణంలో కార్యాలయం కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. నాలుగు మాడవీధుల్లో భూగర్భ విద్యుత్, హిందూ స్మశాన వాటిక(కైలాసథామం)కు నాంది పలికారన్నారు. స్వర్ణముఖి సుందరీకరణకు ప్రణాళికలు సిద్ధ చేసి పనులను కూడా ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా ఆదరించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు మున్నా రాయల్, మల్లికార్జున్‌గౌడ్, ప్రసాద్ మేస్త్రీ, అరవింద్‌రెడ్డి, భాస్కర్, నాగార్జున, మీర్జావలి, కృష్ణ, గంగాధరం, మునీంద్ర, సునీత, శివ, ఉష, సుమతి, జ్యోతి, ఫరీద, సూరి, రాకీ, హరి, సూర్య, చింతామణి పాండు, సెన్నీరుకుప్పం శేఖర్, హరినాయుడు, జయగోపాల్, జయశ్యామ్, మధురెడ్డి, దాము, మురళి, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.